# 7

# అడుగు ప్రతివారికి ప్రతివాదమిమ్ము

# (1 పేతురు 3:8-22)

కొన్ని సంవత్సరాల క్రితం పశ్చిమ యూరప్‌నందు వరుసగా ప్రసంగ సభలు జరుగుచున్నప్పుడు, నేను కెనడా, అమెరికా, హ్యాలాండ్, బెల్జియం, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్ మరియు పశ్చిమ జర్మనీ నుండి వచ్చిన కొంతమంది మిషనరీలతో కలిసి కాలం గడిపే అవకాశం లభించింది. పశ్చిమ జర్మనీ నందు గల గెమన్‌డెన్ అను గ్రామంలోని యూత్‌క్యాంప్ దగ్గర కలుసుకున్నాము. అనేక మంది జాతీయులు అక్కడ హాజరైనారు. చాలా దూరాల నుండి అనేకమంది ఈ మీటింగ్‌కు హాజరగుటకు వచ్చిరి. నా ప్రసంగాలు వినడానికి వచ్చారని నేను పొంగిపోయియుంటాను. కానీ నేను వారిని గమనిస్తూ వింటున్నప్పుడు మేము ఒకరితో ఒకరి సహవాసమును చాలా చక్కగా ఆనందించుచూ సంబరపడ్డామని స్పష్టమైనది. క్రీస్తు కొరకు వారి ఉత్సాహము పరస్పరం వారికిగల ప్రేమ అన్నీ స్పష్టంగా తెలిసాయి. ఈ భావాలన్ని వారి సంఘర్షణల నుండి పుట్టినవి అని నేను అనుకొనుచున్నాను. ఇలాంటిది నేను వేరేచోట కూడా చూసాను: సంఖ్య తక్కువగా ఉండి అవాంతరము పెద్దదిగా ఉన్నపుడు క్రైస్తవులు ఖచ్చితంగా ప్రభువు పై ఆధారపడి బలము కొరకు ఒకరిపై ఒకరు ఆనుకొని జీవించాలి.

పశ్చిమ యూరప్‌లో ఒక వారం పాటు నా స్నేహితులతో కలిసి చేసిన పఠనాభ్యాసములవలన కలిగిన భావము ఆసియాలోని తొలి క్రైస్తవుల సమాజంలోని నేను ఊహించుకున్న ఏకతా భావమునకు సమానముగా ఉందనిపించింది. పేతురు తన మొదటి పత్రికలో సంఖ్యలో తక్కువగా వుండి, గొప్ప అవాంతరాలను ఎదుర్కొంటున్న సంఘాలకూ వ్రాస్తూన్నాడు. సంఖ్యలో పెద్దదై అన్ని సౌలభ్యాలుగల సంఘములు క్రీస్తులోని జీవితానికి మరియు ప్రాపంచిక జీవితానికిని మధ్యగల సరిహద్దు రేఖలను తారుమారు చేయుటకు ప్రయత్నించే అవకాశం ఉంది; కానీ మొదటి పత్రిక చదువువారికి అటువంటి శోధనలు లేకుండెను. శత్రువులు వారిని సవాళ్ళు చేసి, వారిపై ప్రశ్నలు కురిపించిరి, వారివైపు హాస్యాస్పదమైన నిందారోపణలను మలచిరి. విశ్వాసముతో కూడిన సమాధానముతో వారు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండవలెను. అవమానములకు దీవెనతోనూ (3:9), దురుద్దేశములను మంచితనముతోను (3:13), ఆరోపణలను సిలువ సందేశములతోనూ సమాధానమునిచ్చుట (3:18) క్రైస్తవుల విధానమని వారికి సూచించెను.

### దూషణకు దీవెనతో సమాధానమిచ్చుట (3:8-12)

కొన్ని సమాధానాలకు మాటలు అవసరం లేదు. అట్టిది సూటిగా క్రైస్తవుల ప్రవర్తన విధానములోనే వ్యక్తమౌతుంది. కావలసిన మాటలు మరియు వాదనలను పేతురు తన పత్రిక చదువువారికి సమకూర్చుటకు బదులు, పేతురు ఒక విధమైన జీవన విధానాన్ని సూచించాడు. దీనిలో న్యాయబద్ధమైన క్రమము ఉంది. క్రీస్తు బోధలు సిద్ధాంతముల కంటే

గొప్పవని క్రైస్తవులు నిరూపించనంత వరకు క్రైస్తవులు ప్రపంచముపై అతి తక్కువ ప్రభావాన్ని మాత్రమే చూపగలరు. పేతురు పత్రికను చదివినవారిచే సంఘము సంస్కరించబడుటకు ముందుగా, పేతురు పత్రిక చదువుచున్నవారు క్రీస్తుచే సంస్కరించబడినవారు కావాలి. 3:8లో వరుసగా తెలుపబడిన సూటి సమాధానములు ఇవ్వబడినవి. ముందు జాగ్రత్తలు అన్నీ సంఘముపై మోపబడిన విమర్శనలన్నింటికి సూటి సమాధానములుగా ఇవ్వబడినవి. దానిలో ప్రతి ఒక్కటి దానికదే రత్నము వంటిదై క్రైస్తవ సమాజానికి సూచనలిస్తుంది. "తుదకు మీరందరు ఏకమనస్కులై యొకరి సుఖదుఃఖములయందు ఒకరు పాలుపడి, సహోదర ప్రేమ గలవారును, కరుణాచిత్తులును, వినయమనస్కులునై యుండుడి" (3:8).

పేతురు తన పత్రిక చదువు వారిని మొదట "ఏకమనస్కులై" ఉండమని ప్రేరేపించెను. ఈ వాక్యభాగములోని గ్రీకు పదము క్రొత్త నిబంధనలో ఇక్కడ మాత్రమే కనిపించును. క్రైస్తవులకు ఎదురవుతున్న ప్రతి ప్రశ్నతో సంపూర్ణంగా ఏకీభవించాలనే భావముతో అపొస్తలులు చెప్పుటలేదు. దానికంటే ఎక్కువగా ఒకే రకమైన ఆలోచన సరళిని, మరియు ఒకే రకమైన అభిప్రాయమును మనము కలిగియుండాలి. "మీరు ఏకమనస్కులగునట్లుగా, ఏక ప్రేమకలిగి, యేక భావముగలవారుగా ఉండి, ఒక్కదానియందే మనస్సుంచుచు నా సంతోషమును సంపూర్ణము చేయుడి" (ఫిలిప్పీయులకు 2:2) అని అడిగినప్పుడు, ఆయన ఫిలిప్పీయులకు చేసిన హెచ్చరికలలో ఏ భేదమూ కనిపించదు.

"కనికరము" అను పదము పేతురు పట్టికలోని రెండవ పదము నుండి వచ్చినది. ఈ పదము రోమీయులకు 12:15 అర్థమేమనగా ఇతరులు అనుభవిస్తున్న బాధను, మరియు శ్రమ యొక్క అనుభవాన్ని పొందుట మరియు దానిని బట్టి వారి శ్రమ మరియు బాధ తొలగిపోవులాగున చేయవలసినదంతయు చేయుట. పేతురు, రోమీయుల వినోదంపై కోరికను పెంచుకుంటున్న గ్రీకు ప్రపంచానికి వ్రాస్తున్నాడు. ఆ వినోదం జెట్టివారితో కలిగియుండినది, జెట్టివాడు అనగా మరణము వరకు పోరాడేవాడు, మరియు అక్షరాల క్రూరమృగాలవలే దురదృష్టవంతులైన నేరస్తులను మింగివేయుట. ఇది దయా, కనికరములు కావలసిన ప్రపంచము.

సహోదర ప్రేమ సంఘ జీవమునకు మూలము. క్రైస్తవులు పరస్పరము ప్రేమకలిగిన వారై ఉండాలి. ఎందుకంటే, వారు యేసుక్రీస్తు నందు దేవునితో గల సంబంధము ద్వారా రక్తసంబంధులైయున్నారు. ఈ విధమైన ప్రేమకు గ్రీకు పదం, *ఫిలదెల్ఫియా*, పేరు ఆసియా పట్టణానికి ఇవ్వబడినది. ప్రకటన గ్రంథములో యోహాను ఉద్దేశించి వ్రాసిన ఏడు సంఘాలలో ఒక సంఘము యిక్కడ పేర్కొనబడినది. ఆ పేరుతో ఒక గొప్ప అమెరికా నగరం కూడా ఉంది.

తీవ్రమైన ఉద్వేగం కడుపులో నుండి మరియు హృదయము నుండి వచ్చును అని గ్రీకులు అనుకొనిరి. "కరుణాచిత్తులు" అనేది పేతురు పట్టికలో నాలుగవ పదము, దీని శబ్దార్థము "మంచి అంతఃకరణము." NIVలో "దయకలిగియుండుడి" అని ఉంది. రెండవ శతాబ్దపు మధ్య యుగపు పత్రిక ఒకటి స్మిర్నా యొక్క పొలికార్పు నుంచి ఫిలిప్పి సంఘానికి వచ్చి అక్కడున్న పెద్దలకు ఇలా చెప్పింది, "దయకలిగియుండుడి (పేతురుచే కూడ అదేవిధంగా వాడబడిన పదం), అందరి యెడల కనికరమును కలిగియుండి, తప్పిపోయిన వారిని తిరిగి వెనుకకు తెండి, బలహీనుల పట్ల జాగ్రత్త వహించుడి, విధవరాండ్లను, అనాథలను మరియు పేదలను నిర్లక్ష్యము చేయకండి."

NASB మరియు యితర తర్జుమాలలో “వినయముతో” ఉండుడి అని ఉండగా KJV పేతురు పట్టికలోని చివరి పదమును “మర్యాదగా” ఉండుడి అని వ్రాయుటకు కారణం మర్యాద, వినయములకు గల దగ్గర సంబంధమును బట్టి కాదు. అది పాఠాంతరాలవల్ల కలిగింది. వినయవంతుడు తాను సాధించిన, తనకు తెలిసిన, తాను సంపాదించిన విషయములపై ఆసక్తిలేక యితరులను గూర్చి ఆలోచించును. ఈ మాటను అందరు పూర్తిగా వ్యతిరేకమైన ఆడంబరంగా ఉండుట, గొప్పలు చెప్పుకొనుట, లేక తనకోసమే జీవించుట అనే మాటలను బట్టి అర్థం చేసుకోవచ్చు. వినయం ఎల్లప్పుడు మనం తప్పుచేస్తున్నామా అని మనలను పరామర్శించుకోడంవల్ల కలుగుతుంది. ఆ వినయం మనంచేసిన పాపాలను ఒప్పుకోడానికి, తప్పులను సరిదిద్దుకోడానికి తగిన శక్తిని కలిగిస్తుంది.

నాగరిక ప్రజల యొక్క పురాతనమైన చట్టములలో తిరిగి చెల్లించుట అనేది దయకలిగినదిగా ఉండవలెను. ఇది *లెక్స్‌ట్యాలియోనిస్* లేదా ప్రతీకార నియమము అని అంటారు. నిర్గమకాండము 21:23, 24 దీనిని సాంప్రదాయ రూపంలో అమర్చింది: “... హాని కలిగిన యెడల నీవు ప్రాణమునకు ప్రాణము, కంటికి కన్ను, పంటికి పల్లు, చేతికి చెయ్యి, కాలికి కాలు, వాతకు వాత, గాయమునకు గాయము, దెబ్బకు దెబ్బయు నియమింపవలెను.” క్రీస్తు తన యెదుట చేసినట్లుగా (మత్తయి 5:38-42), పేతురు ఉన్నతమైన చట్టమును ప్రవేశపెట్టి *లెక్స్‌ట్యాలియోనిస్* అను చట్టమును తొలగించాడు: “ఆశీర్వాదమునకు వారసులవుటకు మీరు పిలువబడితిరి గనుక కీడుకు ప్రతి కీడైనను, దూషణకు ప్రతి దూషణయైనను చేయక దీవించుడి” (3:9).

క్రైస్తవులు కీడుకు మంచిని మరియు దూషణకు దీవెనను తిరిగి చెల్లించుటకై పిలువబడినప్పుడు పరీక్షింపబడినట్టు మరెక్కడ అంత సూటిగా క్రైస్తవ భక్తి పరీక్షింపబడ లేదు. పేతురు కీర్తన 34:12-16ను ఎత్తిచూపెను, “జీవము యొక్క పరిపూర్ణత మరియు మంచితనమును” చూడాలంటే ఏమి చేయాలో కీర్తనాకారుడు చెప్పుచున్నాడు, “మీ మాటలను జాగ్రత్తగా కొలువుడి.” ఇది మనలో చాలామంది నేర్చుకోవలసిన పాఠం. ఒక విధముగా, దైవభక్తి కలిగి జీవించుట వలన స్వయం-పరిశోధనను విశదపరచబడుచున్నాయి. యేసుక్రీస్తు ఈ విరుద్ధ విషయమును యోహాను 12:24, 25లో వేరొక చోట తెలియచేసాడు. అనేక కోణాల వజ్రములు మరియు జీవము యొక్క ఆశీర్వాదపు లోతులు అనునవి చెడ్డ దానిని నుండి మరలి, సమాధానమును వెతుకుచూ, సత్యము మరియు నీతి మార్గాలను అనుసరిస్తున్న వారు పొందబోయే ప్రతిఫలములు. “ప్రభువు కన్నులు నీతిమంతుల మీదను, ఆయన చెవులు వారి ప్రార్థన వైపునను ఉన్నవి, గానీ ప్రభువు ముఖము కీడు చేయువారికి విరోధముగా ఉన్నది” (3:12).

బహుశ మనము పాత నిబంధనకు మరియు క్రొత్త నిబంధనకు మధ్య ఉన్న సంబంధాన్ని తీవ్రంగా అడ్డుకున్నాము. ఇశ్రాయేలుతో మాట్లాడిన అదే దేవుడు ఆయన సంఘముతో కూడ మాట్లాడుచున్నాడు. దేవుడు ఇశ్రాయేలీయులకు విశదపరచిన జీవన సూత్రాలను లేవనెత్తుటకు పేతురు వెనుకంజ వేయలేదు.

### మంచికొరకైన ఆసక్తితో దుష్టత్వమునకు జవాబిచ్చుట (3:13-17)

రెండవసారి పేతురు తన పత్రికలో ఈ క్రైస్తవుల శ్రమలను సూచించెను (3:13-17;

లెక్స్‌ట్యాలియోనిస్ అను చట్టమును మొదటిసారి 1:6–9). మేలైనది మరియు ఘనమైనది చేసినందుకు జనులు శ్రమపడుట న్యాయము కాదు (3:13). ఇట్టిది ఊహించదగినదనే అపొస్తలులు అంగీకరించారు. అట్లు సంభవింపబోవు దానికి (శ్రమకు) పేతురు అనేక చోట్ల అనేక సలహాలు అందించాడు.

## మేలైనది చేసినందుకే శ్రమపడుడి

క్రీస్తు పక్షమున శ్రమపడుచున్నామని చెప్పువారందరు మంచికై శ్రమపడువారుకారు. క్రైస్తవుడైనా, కాకపోయినా, కొన్ని రకాలైన ప్రవర్తనలు ఎవరికైనా నిందను తేవచ్చు. ఒకవేళ అతడు తప్పుచేస్తే, క్రైస్తవుడు సంఘము వెనుక దాగియుండి అతని విశ్వాసమును బట్టి అతడు తృణీకరింపబడ్డాడని చెప్పుకొనినందున క్రైస్తవుడు తన తప్పును రెండింతలుగా చేసుకొనును. దుర్నీతికై, అబద్ధమాడుటకై, దొంగతనము, లేదా ఏదైనా ఇటువంటి పనులవలన శ్రమపడుటవలన ఎటువంటి దీవెనలు రావు.

మంచిచేసినందుకు పేతురు పత్రిక చదువువారు శ్రమపడుట సంభవించినప్పుడు పేతురు (3:14): యెషయా మాటలతో యిలా సలహా ఇచ్చాడు “... వారు భయపడు దానికి భయపడకుడి దాని వలన దిగులుపడకుడి” (యెషయా 8:12). జనులు క్రైస్తవులను హింసించవచ్చు, చివరికి చంపను వచ్చును, కాని దానికంటే వారేమి ఎక్కువగా చేయలేరు. బహుశ పేతురు యేసు అపొస్తలులను పనికై పంపించినప్పుడు ఉపయోగించిన మాటలను జ్ఞాపకము చేసాడు: “మరియు ఆత్మను చంపనేరక దేహమునే చంపువారికి భయపడకుడి గాని, ఆత్మను దేహమును కూడ నరకములో నశింపజేయగల వానికి మిక్కిలి భయపడుడి” (మత్తయి 10:28). హెబ్రీ పత్రిక రచయిత, “**ప్రభువు** నాకు సహాయకుడు, నేను భయపడను, నరమాత్రుడు నాకేమి చేయగలడు?” (హెబ్రీయులకు 13:6).

## క్రీస్తును మీ హృదయములయందు ప్రతిష్ఠించుకొనుడి

చాలా సందర్భాలలో క్రైస్తవులు ప్రపంచములో వారికి బాహ్యంగా జరుగువాటి పై చాలాకొద్ది నియంత్రణను కలిగియుంటారు. దుష్టజనములు వలన ఆకస్మికంగా జరిగేవికావచ్చు లేదా కావాలని చేసే పనులవలన కావచ్చు, చివరికి కొన్నిసార్లు చాలా మంచివారు కూడ చాలా భయానకంగా శ్రమపెట్టబడతారు. మనకు జరుగుతున్నదంతా నియంత్రించుకోలేనప్పుడు; కనీసం మన హృదయాలలో ఉన్న వాటిని నియంత్రించవచ్చు; మన హృదయములలో క్రీస్తును ప్రతిష్ఠించుకొనవచ్చును (3:15). మనము క్రీస్తును హృదయములో ప్రతిష్ఠించుకొనుట అంటే, ప్రేమ, భక్తి మరియు సమర్పణలను ఆయనకు మాత్రమే ప్రత్యేకించి నిలువచేయుట. అది ఆయనకు విధేయులగుటయే తొలి ప్రాధాన్యం.

## సమాధానమిచ్చుటకు సిద్ధముగా యుండుడి

తరువాత, పేతురు, “... మీలో ఉన్న నిరీక్షణను గూర్చి మిమ్ములను హేతువు అడుగు ప్రతివానికిని సాత్వికముతోను, భయముతోను, సమాధానము చెప్పుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండి, ...” (3:15) అని చెప్పెను. ఇంగ్లీషు పదము “అపాలజీ” డిఫెన్స్ (ప్రతివాదము)గా తర్జుమా చేయబడిన గ్రీకు పదమునుండి వచ్చినది. కానీ గ్రీకు పదము యొక్క అర్థము

మనము ఉపయోగించు "అపాలిజైజ్" (క్షమించు) కాదు. సిద్ధాంతములను లేదా నమ్మకమును కాపాడుకొనుటకు చేయు వివేచనతో కూడిన తార్కిక ప్రతివాదములు (అపాలజిక్ట్స్). ఇవి వేదాంతశాస్త్రము యొక్క విభాగములు. ఇట్టివి క్రైస్తవ విశ్వాసానికి హేతుబద్ధమైన సమాధానము వ్యక్తపరచును. ప్రారంభ శతాబ్దములలో, సంఘము యొక్క శత్రువులు స్థూల దుర్నీతిని వారి సభలలో అభ్యాసము చేయుచూ, కుటుంబాలను చీల్చుచూ ప్రభుత్వాలను బలహీనపరచు లేదా హాని కలుగజేయు మరియు అజ్ఞానమైన మూఢభక్తితో పాలుపంచుకొను క్రైస్తవులను నిందించేవారు. ఈ నిందలకు సమాధానమిచ్చుటకు జ్ఞానమును నేర్చుకొను మనుష్యులు "అపాలజిక్ట్స్" అను రచనలను వ్రాశారు. మరియు వాటిని చక్రవర్తికి మరియు ఇతర ముఖ్యమైన ప్రభుత్వ అధికారులకు ఉద్దేశించి వ్రాసిరి. ఈ ఆలోచనతో "అపాలజిక్ట్స్" అంటే క్రైస్తవుల బోధకు, అలవాట్లకు సరైన హేతుబద్ధమైన ప్రతివాదమును యిచ్చుట.

20వ శతాబ్దములో, క్రైస్తవుల విశ్వాసము యొక్క బుద్ధికుశలత మరియు నిజాయితీపై దాడులు కొద్దిగా సడలించబడ్డాయి. మానవుని చరిత్రలో దేవుని పనికి బైబిల్ సాక్ష్యము అన్నీచోట్ల ప్రశ్నించబడినది. ఎటువంటి సందేహము లేదు, సంఘమునకు హేతుబద్ధంగా ప్రతివాదన చేయువారు కావాలి.

ఈ క్రైస్తవులు జవాబు చెప్పగలుగుటకు చదువవలయును, అయితే జవాబు చెప్పుటతో సరిపోదు. సమాధానము "సాత్వికముతోను మరియు భయముతోను" ఇవ్వవలెను అని అపొస్తలులు చెప్పారు (3:15). చాలా కష్టపడి సత్యమును అన్వేషించేవారు క్రీస్తునుండి వైదొలగిరి – సందేశమును బట్టికాదు, కానీ దానిని సమర్పించు వాని యొక్క గర్వము మరియు దయలేని విధానమును బట్టి. సందేశమునకు మరియు బోధకుడు దానిని మలచిన విధానముల మధ్య సమన్వయము లోపించుటను బట్టి కొందరు తమ తలలు అడ్డముగా ఊపుతూ వెళ్ళిరి. కొంతవరకు సువార్త బోధకుడైనవాడు, ప్రతి ఒక్కడు తనకు తాను బోధించు కొనుచున్నాడు. క్రీస్తు సందేశమును సాత్వికముతోను మరియు మర్యాదతోను ఇష్టపూర్వకంగా బోధించవలెనని పేతురు చెప్పెను.

### నిర్మలమైన మనస్సాక్షి కలిగియుండుడి

పేతురు "మనసాక్షి" అను మాటను మూడుసార్లు తన మొదటి పత్రికలో ఉపయోగించాడు (2:19; 3:16, 21). చాలా తరచు పౌలు తన పత్రికలలో ఈ పదాన్ని ఉపయోగించాడు. మంచి మనసాక్షికై ప్రార్థించుట వ్యక్తిగత చిత్తశుద్ధికై ప్రార్థించుట వంటిది. తీర్పులో తప్పుచేయడం ఒక విషయం, కానీ ప్రారంభము నుండి తప్పు అని తెలిసి కార్యాచరణ గమనములో దానిని ఎక్కించుట మరొక విషయం. నీతిగల పురుషుడు లేదా స్త్రీల జీవితం, వారు బహిరంగంగా ప్రదర్శించు విశ్వాసానికి మాదిరై చివరకు ఎవరైతే దూషణతో మరియు ద్వేషముతో దేవుని ప్రజలపై దాడిచేసిరో వారు వారికివారే సిగ్గుపడులాగున చేయును. క్రైస్తవులు మంచి మరియు శ్రమలతో కూడిన జీవితాల ద్వారా వారు క్రీస్తు సందేశము యొక్క సారాంశమును గ్రహించుటకు ఆతురతగలవారై శత్రువులను ఎదిరించిరి.

### నిందారోపణలకు క్రీస్తు సిలువ సందేశముతో సమాధానమిచ్చుట (3:18–22)

కీడుకు మేలును తిరిగి చెల్లించుటలోగాని మరే ఇతర విషయంలోగాని తన ప్రజలకు

ప్రభువు మాదిరి. మొదట, దాసులకై క్రీస్తును మాదిరిగా ఎత్తిచూపెను (2:18-21); తరువాత, ఒక సరైన మాదిరిగా కీడుకు మేలును సమాధానముగా ఇచ్చిన వాడిగా తనను తాను పైకి ఎత్తిచూపెను. అవిధేయుల పాపముల కొరకై యేసు చనిపోయెను (3:18). సర్వమానవాళికి బదులుగా శరీరమందు ఆయన మరణము ద్వారా ఆయన మనలను దేవుని యొద్దకు తేగలిగాడు; ఆయన మరణమే కథయంతయు కాదు. ఆత్మయందు, ఆయన సజీవుడుగా చేయబడినాడు. అవిశ్వాసులకు క్రైస్తవుల సమాధానము చివరిగా మృతుల పునరుత్థానమందు ఉన్నది.

తరువాత, క్రొత్త నిబంధనలో రెండు కష్టమైన వచనాలను చూస్తాం: 3:19, 20. నోవాహు కాలములో అవిధేయులైన, "చెరలో ఉన్న ఆత్మల యొద్దకు" వెళ్ళి వారికి యేసు ప్రకటించిన దానిని గురించి మనము ఏమని అర్థం చేసుకోవాలి? మనము ఈ వచనములో, ఆలోచింపదగిన వాక్యసంబంధమైన లేదా వ్యాకరణ సంబంధమైన సమస్యలను పరిష్కారం చేసినప్పటికి అర్థము యొక్క స్పష్టత చాలా దూరంగా ఉంది. ఈ సమస్యలను వివరముగా పరీక్షించినప్పుడు, వాటిని అర్థం చేసుకొన్న రెండు సర్వసాధారణమైన మార్గాలలో ఆలోచించుట మనకు క్రమముగా ఉండును.

ప్రారంభ వాక్యమును గురించిన వ్యాఖ్యానము ఒక ప్రధానమైన ప్రశ్నయైయుంది: "ఇన్ విచ్," "త్రూ హుమ్" (ఎవరిద్వారా) (NIV), లేదా "బై విచ్" (KJV). సర్వనామానికి ముందున్న "ఆత్మ" 18వ వచనము యొక్క చివరి పదముగా స్పష్టపరచబడింది. దీనిని క్రియా విశేషముగా అనేకులు స్వీకరించిరి. ఆ విషయంలో, యేసుక్రీస్తు నోవాహు కాలమునాటి అవిధేయులుతో అక్షరార్థంగా కాక, ఆత్మీయంగా బోధించాడు అని అపొస్తులులు చెప్పిరి. నోవాహు లేదా మరే ఇతర ప్రేరేపింపబడినవారైనా వారు క్రీస్తుయేసే స్వయంగా బోధించాడు అన్నట్లు బోధించారు. పేతురు తన పత్రికను వ్రాసినప్పుడు, అవిధేయులైన "చెరలో ఉన్న ఆత్మలు," అనగా సమాధిలో ఉన్న ఆత్మలు; అయితే క్రీస్తు నోవాహు ద్వారా వారికి ప్రకటించినప్పుడు వారు సజీవంగా ఉన్నారు.

కొందరు "విచ్" (దేని గూర్చి అయితే) KJVలో తర్జుమా చేయబడిన సర్వనామమును శరీరమందు క్రీస్తు మరణమును, మరియు ఆత్మయందు సజీవుడవుట యొక్క మొత్తమునకు సంబంధించినదిగా అర్థం చేసుకొన్నారు. వాక్యభాగము క్రీస్తుసిలువ వేయుటకు మరియు ఆయన పునరుత్థానమునకు మధ్య అనగా ఆయన ఆత్మగా పాతాళలోకానికి వెళ్ళి పాపముపై మరియు మరణముపై తాను పొందిన విజయమును "చెర"లోని ఆత్మలకు స్పష్టపరిచెను అని చెప్పుచుండవచ్చు. ఈ విధముగా ఆయన సందేశము ఇచ్చుట మారుమనస్సు పొందుటకై కాదు కానీ, పాపముపై తాను పొందిన జయమును బట్టి దేవునిని మహిమపరచుటకై యుండవచ్చును. పేతురు అపొస్తలుల కార్యములు 2:25-28లో ఉల్లేఖించిన కీర్తన 16:8-11 వాక్యభాగము ఈ వ్యాఖ్యానానికి ఆధారమైయుంది. వాస్తవంగా యేసు ఆత్మ పరదైసులో విడిచిపెట్టబడలేదు (మృతులలోకంలో, KJVలోని నరకము కాదు) కానీ ఆయన అక్కడకి వెళ్ళాడని తప్పనిసరిగా భావించాలి.

ఈ విధంగా ముందు చెప్పబడిన ప్రతి వివరణ దాని బలాన్ని మరియు బలహీనతలను కలిగియుంది, కానీ మిగిలిన క్రొత్త నిబంధన నుండి మనకు తెలిసిన యేసుక్రీస్తు పరిచర్యనుబట్టి మొదటిది సరిపడుతుంది. మనము 3:18-22 వచనాలను పరిగణలోనికి తీసుకొనకపోతే,

యేసు సిలువ మరణము పొందిన తరువాత యేసు హేడీస్‌లోనికి వెళ్ళాడనే ఉపదేశానికి క్రొత్త నిబంధనలో ఆధారాలు కొద్దిగానే కనిపిస్తాయి. ఈ కారణముచేత ఏ విధంగానైతే యేసు ప్రవక్తల మాటలలో ఉన్నాడో జలప్రవాహమునకు ముందు ప్రజలకు నోవాహు బోధించిన బోధలో యేసు ఉన్నాడని అంటే నోవాహు మాటలలో కూడ ఉన్నాడని అర్థం చేసుకోవటం మంచిది (1:10, 11).

నోవాహు కాలంలోని జనులు రక్షించబడిన విధానము మరియు క్రైస్తవులు రక్షించబడిన విధానంలో గల పోలికలను బట్టి (3:21) పేతురు నోవాహును ఆయన కుటుంబాన్ని జ్ఞాపకం చేసాడు. నోవాహు ఆయన కుటుంబము నీటిద్వారా రక్షించబడినట్టు క్రైస్తవులు బాప్తిస్మము ద్వారా రక్షింపబడిరి. నోవాహు దినములలో భూమిపై ఉన్న పాపజనాంగమును పూర్తిగా తుడిచివేసి నోవాహు, ఆయన కుటుంబమును రక్షించుకొనెను, నీటి మూలముగా శుద్ధీకరింపబడుట ద్వారా క్రైస్తవులు రక్షింపబడిరి. ఒకవేళ అవిధేయుల యొక్క పాపముల కొరకే క్రీస్తు మరణమైయుండి వారి పాపములను తీసివేయుటలో ప్రభావము కలిగినదైతే, అన్నింటిలోను బాప్తిస్మము అనివార్యమైనదిగా పేతురు స్పష్టంచేసెను. రక్షించబడిన వారిని, రక్షించబడని వారిని వేరుచేయు రేఖ ఖచ్చితంగా బాప్తిస్మము వద్దనే కలదు. పేతురు చెప్పినట్లు, బాప్తిస్మము భౌతికంగా శుద్ధిచేయటంకాదు కానీ, అది విధేయత యొక్క ఆత్మీయ పని, మరియు మంచి మనసాక్షి యొక్క ప్రతిస్పందన. బాప్తిస్మము అనునది క్రీస్తునందు విశ్వాసపు క్రియగా ప్రభావవంతమైనది. 3:22 వాక్యములో క్రీస్తు దేవుని కుడిపార్శ్వమున ఉన్నాడు అనునది మరలా వెనుకకు కీర్తన 110:1 యొద్దకు వెళ్ళేటటువంటిది. క్రొత్త నిబంధన మరలా మరలా ఈ వాక్యమును క్రీస్తు దైవత్వమునకు మరియు ప్రభువైయున్నాడనుటకు సాక్ష్యముగా ఎత్తిచూపినది.

## ముగింపు

దేవుని కుటుంబములో, సహోదరి సహోదరుల మధ్య, ఒకడు ఊహించుకొనిన లేదా నిజమైన తప్పుకు ప్రతీకారము తీసుకొనుటను సమర్థించరాదు. క్రైస్తవుడు అవమానపరచబడినప్పుడు, సంతోషముతో సమాధానము ఇవ్వవలెను. చెడ్డదాని నుండి తన నాలుకను కాపాడుకోవటం ద్వారా తనకు తాను మంచిదైన మరియు దీవెనకరమైన జీవితమును భద్రపరచుకొనును.

ఒకవేళ శ్రమలు మనము చేసిన మంచిని గూర్చి అయితే, మనము ఆశీర్వాదమును పట్టుకొనియున్నామని ఆలోచించవలసిన వారమైయున్నాము. ఏ విషయంలో అయితే సాధారణముగా మనుష్యులు భయపడుదురో దానివిషయమై క్రీస్తునందు మనము భయపడము. దానికి బదులు, మనము మన నిరీక్షణను గూర్చిన హేతువడుగు ప్రతివానికి సమాధానము ఇచ్చుటకు సిద్ధముగా ఉండవలసిన వారమైయున్నాము. కీడుకు మేలును తిరిగి చెల్లించుటలో, క్రీస్తు తనకు తానే ఒక ఉన్నతమైన మాదిరిగా ఉంచుకొనెను. యేసుని అంగీకరించి, ఆయనకు విధేయులైన వారందరిని రక్షించుకొనుటకు ఆయన అనీతిమంతుల కొరకు చనిపోయెను. నోవాహు, ఆయన కుటుంబము నీటిద్వారా రక్షింపబడినట్టు, నీటి బాప్తిస్మమందు క్రీస్తు రక్తము ద్వారా మన పాపములనుండి మనము రక్షింపబడియున్నాము.